ప్రతి మానవుడు అశోక చక్రవర్తి. అశోకుడనగా శోకము లేనటువంటి వాడు. అతనే ఆత్మసామ్రాజ్యమునకు ఆధిపత్యము వహించుటకు అర్హుడౌతాడు. పుట్టినది మొదలు గిట్టునంత వరకు, తెల్లవారి మొదలు రాత్రి నిద్రించునంత వరకు ప్రతి మానవుడు ఆనంద నిమిత్తమై అనేక కర్మలు ఆచరిస్తున్నాడు. ఏ చిన్నపని చేసినప్పటికిని ప్రతి మానవుడు ఆనందాభిలాషతోనే కార్యములో ప్రవేశిస్తున్నాడు. పిల్లలు కావటం ఆనందమే. చదవటం ఆనందమే. ఉద్యోగము చేయటం ఆనందము నిమిత్తమే. వివాహమాడటం ఆనందము నిమిత్తమే. అన్ని విధములకూడను ఆనందము నిమిత్తమై కర్మలాచరిస్తున్నాడు. కాని యిన్ని కార్యములు చేస్తూ వచ్చినప్పటికిని ఆనందమును నోచుకోలేక పోతున్నాడు. ఆనందము ఎక్కడ వున్నదని అనే విషయాన్ని కూడను విచారించుకోలేక పోతున్నాడు.

ప్రతి మానవునకు ఆనందము లోపల, వెలుపల, క్రింద మీద చుట్టూ సర్వత్ర వుంటున్నది. ఇట్టి ఆనందము తన చుట్టూనే వుండి కూడను మానవుడు దీనిని గుర్తించుకోలేక దుఃఖములో మునిగిపోతున్నాడు. కారణము ఏమిటి? ఆనందము ఒక నిధి. నిధిని కాపాడే నిమిత్తమై ప్రతి మానవుడు అనేక రకములైన పద్ధతులు చేకూర్చుకుంటాడు. ఇంటిలో యేదైనా నిధి వుంటున్నదంటే గేట్ దగ్గర కాపాలాగా ఘూర్ఖాని నియమించుచూ ఆ నిధిని రక్షించుకోటానికి ప్రయత్నిస్తూ వుంటాడు. అదే విధముగనే ఆనందము ఒక నిధి. ఐతే దీనిని కాపాడే నిమిత్తమై దీనికి కూడను కొన్ని రక్షణాలు కావాలి. దీన్ని ఏది కాపాడుతున్నది. అహంకారమనే సర్పము దీనిని కాపాడుతున్నది. ఈ అహంకారమనే సర్పమును నిర్మూలము గావించినప్పుడే నీవు యీ నిధిని నిశ్చయముగా పొందటానికి అర్హుడౌతావు. అది నిధి చుట్టూ తిరుగుతూ వుండినంత వరకు నీవు యేమాత్రం యీ నిధిని పొందలేవు. కనుక మొట్టమొదట యీ అహంకారమును నిర్మూలము చేసుకోవాలి. నిప్పును నివురు కప్పినట్టుగా యీ ఆనందమును అహంకార మమకారములనే నివురు కప్పింది. యీ నివురు మనము వూదినప్పుడు నిప్పు మనకు కనిపిస్తుంది. ఐతే యీ నివురు ఎక్కడనుండి వచ్చింది. నిప్పునుంచే వచ్చింది. నిప్పునుండి వచ్చిన నివురు నిప్పునే కప్పివేస్తుంది. నివురును వూదితే నిప్పు కనుపిస్తుంది. అదే విధముగనే ప్రతి మానవుని యందు యీ అహం అనేది ఆత్మనుండే ఆవిర్భవిస్తుంది. ఈ ఆత్మనుండి ఆవిర్భవించిన అహం అనే నివురు సాధనలచేత నిర్మూలము చేసుకోవాలి.

ఏమిటి మనము చేయవలసిన సాధన. సాధన వలన మనకు లభించే

105118902

ది ఏమిటి? నవవిధ మార్గములను బోధిస్తూ వచ్చింది వేదాంతము.

శ్రవణం కీర్తనం విష్ణోస్స్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనం.

అన్నీ కూడను కొన్ని మార్గములుగా గమ్యమును చేరటానికి తోడ్పడుగా నిర్మించాయి. ఈ కర్మలన్న మనకు అందించే ఫలితము ఏమిటి? ఈ సాధనలన్నీ మోక్షాన్ని అందించటం లేదు. కేవలము చిత్తశుద్ధిని మాత్రమే కలిగిస్తున్నాయి. చిత్తస్య శుద్ధయే కర్మః. కర్మ ద్వారా చిత్త శుద్ధి మాత్రమే ఏర్పడుతుంది. అంతేగాని మోక్షమునందించే అధికారము లేదు ఈ కర్మలకు. ఎన్ని యజ్ఞయాగక్రతువులు చేసినప్పటికిని ఇవి కేవలము స్వర్గము వరకు మాత్రమే ప్రయాణము చేయిస్తాయి. క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి. ఈ పుణ్యము క్షీణించేటప్పటికి తిరిగి మనుష్య లోకమునకు రావలసి వస్తుంది. ఇవేవి జన్మరాహిత్యమును అందించలేవు. మరి కర్మలు ఎందుకు చెయ్యాలి. చిత్త శుద్ధి లేక జ్ఞాన సిద్ధి మనకు లభించదు. జ్ఞానసిద్ధి కలుగకుండా మోక్షప్రాప్తి మనకు కలుగదు. కర్మల ద్వారా చిత్త శుద్ధి, చిత్త శుద్ధి ద్వారా జ్ఞానము. జ్ఞానాదేవతు కైవల్యము. జ్ఞానము వలన కైవల్యము లభిస్తుంది.

ఈ ఆనందము మనమే అయి వుండి కూడను ఈ ఆనందమును మనకు మనము గుర్తించుకోలేక పోతున్నాము. ఆనందము ఎక్కడో లేదు. వస్తువుయందు ఆనందము యే మాత్రము లేదు. వ్యక్తులందు యే మాత్రము ఆనందము లేదు. ఇది కేవలము తాత్కాలిక ఆనందాన్ని అందిస్తున్నాయి. ఇది ఆనందమని చెప్పటానికి వీలుకాదు. సంతోషము. కొంత మనగా అందించటము. ఏమిటి సం (some) కొంచెము అందించేది. సంతోషమునకు ఆనందమునకు చాలా difference వుంటున్నది. ఆనందము హృదయముతో కూడినది. సంతోషము head లో చేరినది. head కేవలము responsibility గా వుంటుంది. heart right గా వుంటుంది. ఒక right కి responsibility కి ఎంత difference చూడండి. Right కి ఎప్పుడూ fight చెయ్యాలి. Responsibility మీరు వుద్యోగము చేసేటువంటివారు రిటైర్ అయ్యేంత వరకు ఆఫీసులో కూర్చోవచ్చు. ఇది responsibility. ఇది రిటైర్ అయ్యేంతవరకు. రిటైర్ అయిన తరువాత ఆ ఆఫీసుపై బాంబు పడినా అతనికి లెక్కలేదు. కాని heart అటువంటిది కాదు. right వుంది. life వుండినంతవరకు ఈ right తగిన అధికారముతో వుంటున్నది. ఈ ఆనందము మనకు ఒక్కసారి లభించెనా తిరిగి పోదు. ఈ ప్రపంచములో మూడు వస్తువులుంటున్నాయి. ఒక వస్తువు పోతే రాదు. రెండవది వస్తే పోదు. మూడవది రాదు.పోదు. వస్తే పోదు అది జ్ఞానము. పోతే రాదు అది అజ్ఞానము. పోదు రాదు అది బ్రహ్మ. మానవత్వము లో పోని రానటువంటి ఆనందము మనయందే వుంటున్నది. పోయిన ఆనందము తిరిగి రాదు. వచ్చిన దుఃఖము తిరిగి పోదు. పాని

రాని తత్వాన్ని మనం పొందాలి. అది మనయందే వుంటున్నది.

వస్తువుయందే ఆనందము వుంటే ఎందుకు మనము వస్తువుతో ఆనందము అనుభవించకూడదు. అన్నమందే ఆకలి సమయములో ఎక్కువ ఇష్టముగా వుంటుంది. వడ్డించినప్పుడు చాలా సంతోషమవుతుంది. కాని బాగా భుజించి కడుపు నిండేటప్పటికి నీకు ఇష్టమైన పదార్థములు వడ్డించినప్పటికిని నాకు వద్దని కోప్పడతావు. నిండిన తరువాత కించిత్తైనను మనము ఆశించము. దాని వల్ల యేమాత్రము ఆనందము వుండదు. అప్పుడు విసుగు కూడా పుడుతుంది. నిజముగా అన్నములో ఆనందమే వుంటే విసుగు ఎందుకు పుట్టాలి. Temporary happiness is not bliss. ఈ వచ్చిపోయేటువంటి దంతా కూడను కేవలము ఆనందము కాదు సంతోషములే. మనకు దుఃఖము వుంటున్నది. దుఃఖము దేనికోసం వస్తుంది. ఎవరో మరణించటము చేత దుఃఖము వచ్చింది. ఐతే యీ మరణము దుఃఖము నిచ్చిందా లేదు. మరణము నీకు దుఃఖము నివ్వలేదు. ఎవరో ఎంతమంది చనిపోతున్నారు. ఆమరణము నీకు దుఃఖము నిస్తుందా! కాదు. death అయిన మనిషికి నీకు connection వుండటం వల్ల అది నీకు దుఃఖము యిచ్చింది. నావాడు అనే అభిమానముచేత అతను మరణించిన తరువాత ఆదుఃఖము నిన్ను బాధిస్తున్నది. అభిమానము నీకు దుఃఖము నిచ్చింది. మరణము దుఃఖము నివ్వలేదు. దుఃఖము, ఆనందము అనేది వస్తువులతో మనము connection చేసుకుంటున్నాము.

ఒక చిన్న ఉదాహరణము. పిల్లలంతా వున్నారు. ఒక తండ్రికి ఒకే కుమారుడు పుట్టాడు పాపం. ఆ కుమారుడు అనేకరకములుగా పెంచి పెద్దచేసి చదివించాడు. foreign పంపించాడు. ఏదో తనకున్నది, అప్పునో సప్పునో చేసి, ఆస్తిపాస్తులు అమ్మికొని foreign పంపించాడు. వాడు చదువుకొని వచ్చాడు ఆధునిక boy మాదిరి. తల్లి తండ్రులు అమాయకులు. మా అబ్బాయికి పెండ్లి చేయాలి, అంతదూరము పోయి చదువుకొని వచ్చేశాడు. ఇంటికి గౌరవ మర్యాదలు యిచ్చే అమ్మాయిని పెండ్లి చేయాలనుకున్నారు. అప్పుడు అబ్బాయిని అడిగారు 'అబ్బాయి నీ మేనత్త కూతురు వుంటున్నది ఆమెను పెండ్లి చేసుకుంటావా అని. NO I want only graduate girl. అన్నాడు. పల్లెపిల్ల నాకక్కరలేదన్నాడు. విద్యార్థిగా వున్న graduate girl కావాలన్నాడు. foreign పోయి వచ్చాను. ఇంత మొరటువాళ్లను నేను చేసుకోటం యేమాత్రం అనుకూలం కాదన్నాడు. తల్లి తండ్రులు చాలా బాధపడ్డారు. ఇంత చదివించినాము యీ చదువుకునే పిల్లలు మన యింటికి వస్తే వంటయింట్లో పని చెయ్యాలి యిల్లు సర్దుకోవాలి బట్టలు వుతుకాలి మాసేవ చేయాలి ఒకే కొడుకు కాబట్టి అలాంటి బిడ్డ మాకు వస్తే ఎంత బాగుండేది. చదువుకున్న బిడ్డను కావాలంటున్నాడే యేమి చేసేదని యిద్దరు బాధపడ్డారు. సరే యేమి చేస్తారు వారు. వాడు మొండి పట్టుపట్టాడు. ఇది modern education యొక్క result. అప్పుడు

వానికి లాంగి పోవలసి వచ్చింది. ఎందుకంటే ఒకే కొడుకు. సరే ఒక BA graduate ని చూచారు. అబ్బాయిని తీసుకు వెళ్ళారు. ఒకరికొకరిని చూపించారు. engagement జరిగింది. ఆ boy వచ్చి friends తో my life is entire happiness అన్నాడు. ఎంత సంతోషం వానికి. ఎంత happy గా వున్నాడు. నేను కోరిన graduate girl దొరికిందని. Marriage అయింది. 15 రోజుల తరువాత. అమ్మాయి వారింటికి వచ్చింది. 2nd day తెల్లవారి లేచి వాడు sofa పై కూర్చున్నాడు. My dear wife bring coffee for me అన్నాడు. ఆమె చెప్పింది. I am a graduate you are a graduate why dont you prepare coffee for me. అప్పుడు చెప్పాడు My life is full of darkness. అని. happiness ఎంత కాలము వుండినది. అనుకూలముగా వుండినంతవరకు happy అంటారు. ఇష్టము విరుద్ధముగా వుండేటప్పటికి darkness అంటారు. కాబట్టి ఇది bliss కి యేమాత్రము సంబంధము లేదు. bliss అనేదానికి no beginning no ending ఆది అంతము లేదు. ocean లోపల యున్న waves వస్తున్నాయి. ఏది beginning యేది ending అని చెప్పటానికి వీలులేదు. నీవు ఎంచుకోటానికి ఎక్కడ ప్రారంభిస్తావో అదే beginning. ఎక్కడ అలసి పోయి విరమిస్తావో అదే ending. అంతేకాని ఆ waves కి beginning లేదు. ఏదానికి beginning లేదో దానికి ending నిర్ణయించటానికి సాధ్యము కాదు. ఆది, అంతము లేనిదే ఆనందము. అదినిజమైన ఆనందము. అది నీలోనే వుంటున్నది. ఆనందము నీలో పెట్టుకొని ఎక్కడో వెతకటానికి ప్రయత్నిస్తున్నావు.

చిన్న ఉదాహరణము. నీవు నిద్రించావు. నిద్రించిన తరువాత ఎక్కడికో dinner కి పోయినట్లుగా కల వచ్చింది. అక్కడ dinner లో ఇష్టమైన పదార్థములంతా భుజించినట్లుగా కల వచ్చింది. బాగా ఆనందించావు. తరువాత ఇంకెక్కడికో వెళ్ళావు. నీ అభిప్రాయము నెరవేరినట్లు అక్కడ సంతోషమును అనుభవించావు. డిన్నరుకు వెళ్ళినప్పుడు సూటు, బూటు అన్నీ వేసుకొని వెళ్ళావు. అక్కడ ఆనందించినట్లుగా కల వచ్చింది. కానీ యేమీ చూడలేదు. ఏమీ తినలేదు. డ్రెస్సు వేయలేదు. ఆనందము ఎక్కడనుండి వచ్చింది. ఆ సూటు, బూటు, హోటల్ అన్నీ నీవు కల్పించుకున్నవే. అవన్నీ నీవే కల్పించుకున్నావు. ఎవ్వరూ నిన్ను డిన్నరుకు పిలువలేదు. నిన్ను నీవే సృష్టించుకున్నావు ఆ స్వప్నములో. నిన్ను ఎవరు సృష్టించారు. అంతా mind creation. అన్నింటికి మైండే మూలకారణముగా నిల్చినది. అక్కడ ఎవరు ప్రత్యేకముగా సృష్టించలేదు. అన్నింటిని తనకు తానే సృష్టించుకున్నాడు. ఏతావాతా జీవియొక్క అంతరార్థమేమంటే దుఃఖము ఆనందము తనకు తానే సృష్టించుకుంటున్నాడు. మనయేవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః. ఎట్లా. ఒక తలుపు వుంది. తలుపుకి Lock వేశావు. నీ దగ్గర ఒక Key వుంది. ఆ Key తీసుకుపోయి Lock లో పెట్టావు. Left side

turn చేస్తావు open అవుతుంది. Right side turn చేస్తావు close అవుతుంది. Same lock, same key. opening and locking ఏమిటి కారణము. turning దానికి కారణము. నీ హృదయము అనేది ఒక lock. నీ మైండ్ key. God side turn చేస్తే detachment. world side turn చేస్తే attachment. కాబట్టి attachment detachment కు రెండే కారణం. కనుక నీవు మనసును కంట్రోలు చేసుకొనుటకు ప్రయత్నము చేయి. మనసు లోనే వుంది సర్వము.

పాపమనగ వేరు పరదేశమున లేదు
తాము చేయు పనుల తగిలియుండు
దేవుడనగ వేరు దేశమందున లేడు
దేవుడనగ తనదు దేహమందె.

కనుక అన్నీ మనయందే వుంటున్నాయి. దిన దినము ముగ్గు, అలికి, సున్నము వేసి, మెత్తి ఇంటికి అలంకరణ చేస్తున్నాము. అట్లే దేహమునకు అలంకరణ చేస్తున్నాము. ఈ decoration ఎంత వరకు. లోపల జీవుడు వుండేనంత వరకే. ఇది లేక పోతే decoration చేసినా ప్రయోజనము వుండదు.

దేహము ఒక బండి వంటిది. mind horse వంటిది. horse ముందు cart వెనుక పెడితే ప్రయాణము సులభముగా జరుగుతుంది. horse కి మంచి ఆహారము ఇస్తే బండిని చక్కగా ఈడ్చుకొని పోతుంది. కాని ఈనాడు horse కు ఆహారము ఇవ్వటము లేదు. Horse ను ముందు పెట్టటం లేదు. horse back cart front. అంటే ఎట్లా చేస్తున్నాము ఇప్పుడు body కి మొట్టమొదట comfort ఇస్తున్నాము. mind కు ఏమాత్రం comfort ఇవ్వటం లేదు. దీనివలనే ఇవన్నీ వృట్టాసె దాగా మారిపోయింది. తెల్లవారి లేచినది మొదలు కాని రాత్రి పరుండేంత వరకు దేహానికి సంబంధించిన విషయములే మనం యోచిస్తున్నాము. తినటము, త్రాగటము డ్రస్సు వేసుకోటము, మేకప్ చేసుకోటం, office కి పోవటం ఇవన్నీ కూడను దేహసంబంధమైనవే. దేహానికి ప్రొద్దున్న కాఫీ, మధ్యాహ్నం టిఫిన్, లంచి, డిన్నరు ఇన్ని ఆహారములు ఇస్తున్నాము. మైండ్ కు యేమి ఆహారము ఇస్తున్నాము. ఎంత వీక్ అయిపోతుంది. వీక్ మైండుకు వీక్ thoughts వస్తాయి. బలం చేయాలి. సత్ప్రవర్తన, సచ్చింతన, సర్వేశ్వర ప్రేమ ఇవంతా food వుండాలి. ఈ ఆహారము దానికి అందించటం లేదు. Bad company, bad ideas, bad thoughts ఇవంతా bad లో ప్రవేశిస్తున్నాది. కనుక మనము bad గా మారిపోతున్నాము. అందువలనే Tell me your company I shall tell you who you are. ఎలాంటి వారి సహవాసము చేస్తారో అలాంటి వారి బుద్ధులే మనకు వస్తాయి. కనుకనే సత్సంగము అవసరమన్నారు. మంచి company లో చేరటానికి తగినంత వుత్సాహ ప్రోత్సాహములు చూపించాలి. ఆ కంపెనీ ఎందుకొరకు

టే తనయందున్న ఆనందమునే తాను ఆవిర్భవింప చేసుకోవాలి. తనలో లేనిదానిని తాను తెచ్చుకోటానికి యేమాత్రము అధికారము లేదు.

తనయందున్న ఆనందమును తాను అభివృద్ధిగావించుకొని తద్వారా తానే ఆనందించాలనుకుంటే దానికి తగిన మార్గము ప్రేమ మార్గమొక్కటే. ఎందుకంటే లోపల ప్రేమ, బయటా ప్రేమ, చుట్టూ ప్రేమ మన యందున్న ప్రేమ తరిగిపోదు. చిన్న ఉదాహరణ. ఒక మట్టి జగ్ వుంటున్నది. ఈ జగ్‌లో నీరు పోసి ఎవరు touch చేయకుండా పుట్టపైన పెట్టి వుంచుతే రెండు దినములైన తరువాత water level తగ్గిపోతుంది. ఈ మట్టి అంతా పీల్చుకుంటుంది ఆ waterను. అందువల్ల దాని level తగ్గిపోతుంది. కానీ జగ్గు నిండుకు నీరు పోసి చుట్టూ నీరుండే పాత్రలో యీ జగ్గును పెడితే యీ నీరు ఒక drop కూడా తగ్గదు. చుట్టూ నీరు, జగ్గులో నీరు రెండూ వుండటం వలన యీ నీరు తగ్గిపోవటానికి అవకాశము లేదు. నీలో ప్రేమ మాత్రం వుంటుండి నీ చుట్టూ ప్రేమకు సంబంధించిన వాతావరణమే లేకపోతే నీలో కూడా తగ్గిపోతుంది. చుట్టూ కూడను ప్రేమ మయం చేసుకోవాలి. అందుకే సత్సంగము చాలా అవసరము. అందువల్ల నీలో మంచి భావములు వుండినప్పుడు నీ చుట్టూ కూడా మంచి భావములు వుండే దాంట్లోనే చేరాలి. ఈ భావములు వున్నవారు చేరకపోతే వారికి good bye చెప్పి నీవు వెనుకకు రావాలి. వారితో ద్వేషము మనము పెంచుకోనక్కర లేదు. నమస్తే అంటే చాలు. ఈ విధముగా దానినుంచి మనము దూరము కావాలి. ఆవిధమైన ప్రయత్నమును యీనాడు మానవుడు చేయుటం లేదు. Hellow అంటే Hellow పోతూవుండాలి. మంచిదా చెడ్డదా విచారణ శక్తి లేదు. discrimination power పోయింది. ఈనాడు discrimination ఎట్లా చేస్తున్నారంటే మనము like అయినదానిని సమర్థించటము తాగేవాడు మిగతావారి దగ్గరకు పోయి నీవు తాగుతున్నావు అంటే యీ తాగేది ఎంతగొప్పదో వాడు వర్ణిస్తాడు. దానివల్ల mental worry పోతున్నాది. ఈ unconscious లో వుండి యీ worry మరచిపోటానికి అవకాశము వుంటుంది. అని తాను సమర్థించుకొని చెప్పుకుంటాడు. ఈ విధముగా నీవు మరచిపోటానికి ప్రయత్నం చేస్తె మరింత బలహీనుడవైపోతావు. ఏవో కొన్ని దుఃఖములు మరచిపోదామనుకుంటే క్రమక్రమేణా నిన్నే మరపిస్తుంది. మొట్టమొదట ఆ drink నీలో చేరుతుంది. తరువాత నీవే drink అయిపోతావు. దానివలన వచ్చిన ప్రయోజనము యేమిటి? కనుక యీ చెడ్డవారితో చేరటము వలన నీవూ చెడ్డవాడవైపోతావు. + + రెండూ చేరి ఒకటైపోతాయి. అట్లా కాకూడదు. మంచి దానిలో మనము చేరాలి. అక్కడే discrimination. Is it good or bad, right or wrong హృదయసాక్షిగా రావాలి. అదే conscious అనేది.

అంతేగాని బయటి ప్రపంచము వాతావరణమునకు తగినట్టుగా నీవు మారకూడదు. ఎవరైనా యేమైనా అనుకోనీ నీ సుఖమును నీవు కోరాలి. ఎవరికోసమో నీవు పాటుపడితే రేపు అనుభవించేవాడు నీవే. కనుక society యేమో చెప్పుతుంది. society కి

మనము ఆదర్శప్రాయులుగా నిల్వాలి. ఒకవేళ society నిన్ను ధిక్కరిస్తే నీవు కూడను society తో వాదన చెయ్యి. It is not good. This is good. అని నీవు నీ విశ్వాసమును develop చేసుకో. కనుక ఈ fight చేసే శక్తిని ఈనాడు మనము అభివృద్ధి చేసుకోవాలి. ఎవడో వచ్చివీడో చెబితే అరెరే ఈ భక్తుడు సాధకుడు అని అవమానముగా తలచించుకుంటాడు. ఆ బలహీనత వుండ కూడదు. Yes. I am a devotee. ఏమి నీకు అవమానము. నేను తాగుబోతునంటే అవమానము లేదు. భగవంతుని భక్తుడను అంటే యేమి అవమానమొచ్చింది. కనుక దీంట్లో ఏ మాత్రము మనము భయపడనక్కర లేదు. నా ఇష్టం అంతేగాని నీవెవరు అడగటానికి. my desire who are you? నీకు యేమి సంబంధము లేదు దీనిలో ఈ రకమైన fight లో ఈ సత్యాన్ని సాధించాలి. కానీ ఈనాడు అది లేదు. వారితో వీరితో చేరి ప్రపంచముకోసం సంబంధించినట్లుగా వుండి ఈ ప్రపంచమును తృప్తి పరచాలని మనము అన్నివిధముల బలహీనమై పోతున్నాము. ప్రపంచము యొక్క తృప్తి కాదు నీకు కావలసినది. పరమాత్మని యొక్క తృప్తి కావాలి. ప్రపంచము విడిచేటప్పుడు నీ ఈ సంసారము వెంటరాదు. నీ సంస్కారము వెంటవస్తుంది. సంస్కారము పెంచుకోవాలి గాని సంసారము కాదు. సంసారములో నీ కర్తవ్యము నీవు నిర్వర్తించు. అంతేగానీ మిగతా society లో నీవు యిరుక్కుపెట్టుకోకు. అయితే society కి సేవ చెయ్యి. నీకు మంచిదని తెలిసినప్పుడు నీవు society కి సేవ చెయ్యి. ఏ మాత్రం తప్పు లేదు. కానీ వ్యక్తులకోసం చేయకూడదు.

Self satisfaction కావాలి. ఈ self satisfaction ఎప్పుడు మనకు వస్తుంది. Self confidence develop చేసుకున్నప్పుడే Self satisfaction వస్తుంది. ఈ confidence సరిగా వుంటుండాలి. ఈ confidence కి no reason, no reason. confidence is beyond reason. ఎందుకు నీవు God ను ప్రేమిస్తున్నావని అడిగారు. ఎందుకు నీవు తల్లిని ప్రేమిస్తున్నావని నీవు అడుగు. She is my mother అంటాడు వాడు. He is my God అను. ఈ right నీవు fight చెయ్యాలి. నీ mother ను నీవు ప్రేమించటానికి యేమి reason. no reason. only one reason. She is my mother. అదే విధంగా దేవుని ప్రేమించటం ఎందువలన? He is my God. no reason. It is my confidence. ఈ confidence పైననే నీకు satisfaction వస్తుంది. ఎప్పుడు Satisfaction వచ్చిందో అప్పుడు Sacrifice చేస్తావు. ఈ Sacrifice ఎప్పుడు చేస్తావో అప్పుడే realisation వస్తుంది. Self confidence foundation. Self satisfaction-wall Self sacrifice-roof. Self realisation is life. మన life అంతా కూడను Self మీద ఆధారపడి వుంది. Self అంటే ఏమిటి? Selflessness Self is real Self. అనగా our body కి సంబంధించినది కాదు. ఆత్మకు సంబంధించినది. చిన్న ఉదాహరణ. పిల్లలందరికి అనేక పర్యాయములు చెప్పాను. This is my body I am not the body. I am seperate from body. My body, body is seperate you are

seperate. who am I అని అడగాలి. I am not body. I am not soul I am I అని వేదాంతమునందు నేతి నేతి not this not this. కనుకనే body instrument. నిద్రలోపల యేమీ లేవు అన్నీపోయాయి. అప్పుడు ఆనందముగా వున్నావు. ఈ ఆనందము ఎక్కడనుండి వచ్చింది? బయటి నుండి వచ్చిందా? నీనుండే వచ్చింది. Real bliss నీనుండే వచ్చింది. నీలోనే వుంటున్నది. artificial bliss బయట తట్టు వుంటున్నది. ఎంత యిచ్చిందో అంత తీసుకుంటున్నది. కనుక artificial bliss కోసం మనం try చేయకూడదు. అదీ వుండవలసినదే. ప్రపంచములో మనము వుండినంతవరకు మర్యాద, money house, respect యివన్నీ వుండవలసిందే. కాని దీనినే మనము ప్రధానముగా తల్చకూడదు. ఎంతమంది ఎన్నివిధముల పోయారు.

ఒకానొక సమయము లోపల జనకుడు విచారణ చేస్తూ వచ్చాడు. అతడు రాజయోగి. రాజయోగి అంటే కర్తవ్యాన్ని నిర్వర్తించుకుంటూ లక్ష్యమును దైవముపైన పెట్టుకోటం. ఈ విధముగా వున్నాడు. discrimination చేస్తూ వుండేవాడు what is truth what is right అని యీ విధంగా యోచన చేసేవాడు. ఒకనాడు చక్కగా భోజనము చేశాడు. పరిచారకులంతా విసురుతున్నారు. ఆనాడు కరెంటు పంకాలు లేవు. కొంతమంది కాళ్ళు వత్తుతున్నారు. రాణీగారు ప్రక్కన నుంచుంది. భోజనము చేయటం వలన జనక చక్రవర్తికి నిద్రవచ్చింది. రాణీగారు చెప్పింది servants ని వెళ్ళిపొమ్మని. రాజుగారికి disturbance వుండకూడదని. అతడు రెస్టు తీసుకుంటున్నాడు వెళ్ళిపోమంది. వారు వెళ్ళారు. జనకుడు నిద్రపోయాడు. ఆమె కూడా యేమీ disturb చేయలేదు. ఆమె కూడా పడుకుంది. రెండు గంటలు అయింది. దానికి 3 ఘడియలంటారు. లేచాడు. నేనెవరు నేనెవరు ఏది నిజము ఏది నిజము. నిద్రలో స్వప్నము వచ్చింది. ఆ స్వప్నము లోపల పరరాజులందరు తనపైన దండెత్తి వచ్చారు. అతనిని జయించారు, రాజ్యము నుండి తరమగొట్టారు. అరణ్యములో సంచారము చేస్తున్నాడు. ఆకలి ఎక్కువైంది. ఆకలి ఆకలి అని అరణ్యమంతా తిరుగుతున్నాడు. పాపం. ఒక చెట్టుక్రింద అడవి జాతి వారు ఒక తట్టలో అన్నం తింటున్నారు. వారి దగ్గరకుపోయి అన్నం అన్నం అన్నాడు. ఆ అడవి జాతి వారు అన్నం ఆకులో పెట్టి యిచ్చారు. ఆకలిలో తిందామనుకుంటే గ్రద్ద వచ్చి ఆకును పట్టుకుపోయింది. అన్నము కూడను లభించలేదు. ఆకలి అని మెలకువ వచ్చింది. చూచేటప్పటికి ప్యాలస్. రాణీగారు వున్నారు ప్రక్కన. తాను సోఫాపైన పడుకున్నాడు. వజ్ర వైఢూర్య మరకత పుష్యరాగాలతో తులతూగుతున్నది రాజ్యము. చూచాడు. అంతా పిచ్చిగా వుంటున్నది. కలలో అన్నము లభించకుండా పోయింది. అది నిజమా యిది నిజమా యిదే question అయినది. రాణీగారు మహారాజా ఏమీ లేదు. అది నిజమా యిది నిజమా! పురోహితుని పిలిపించింది. జ్ఞానులను పిలిపించింది. అందరూ వచ్చారు. వశిష్ఠులవారూ వచ్చారు. వశిష్ఠులవారు యోగదృష్టితో గ్రహించారు. అదీ నిజము కాదు. యిదీ నిజము కాదు. నీవు నిజము. అందులో నీవువున్నావు

105118909

అది యిది కాదు. ఇది అది కాదు. స్వప్నము జాగ్రత్త కాదు. జాగ్రత్త స్వప్నము కాదు. కాని జాగ్రత్త లోను నీవున్నావు. స్వప్నములోన నీవున్నావు. నీవు omnipresent. చూశావా. అప్పుడు I am I. అది realisation. Past is past forget the past. do not brood over future. live in the present, this not ordinary present omnipresent. Past result present లోవుంది. future result present లోవుంది. రాత్రి యేమి తిన్నావో దాని త్రేపు వస్తుంది. ఏ విత్తనము వేస్తావో ఆ మొక్క వస్తుంది. future దీంట్లోనే వుంది. past దీంట్లోనే వుంది. అందుకే present omnipresent. Do not worry about future or past. That is happiness.